పత్రికా ప్రకటన - 3

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 12.08.2014

తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పిరమల్ సంస్థ ఆహ్వానించింది. పిరమల్ చైర్మన్ అజయ్ జి పిరమల్ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు ఈ మేరకు లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రం ఎదర్కోంటున్న సవాళ్లను అధిగమించడానికి ముఖ్యమంత్రి చూపిస్తున్న చొరవను అజయ్ ప్రత్యేకంగా కొనియాడారు. పరిశ్రమల స్థాపన కోసం పెట్టుబడుదారులకు అనుకూలంగా వుండే పద్దతులతో పారిశ్రామిక విధానాన్ని తీసుకురావాలనే ముఖ్యమంత్రి ప్రయత్నాన్ని ఆయన స్వాగతించారు. సామాజిక సేవా కార్యక్రమాల కోసం మేము చేసే కార్యక్రమాలకు సహకారం అందించడానికి మీరు అత్యంత వేగంగా స్పందించిన తీరు మమ్మల్ని చాలా ఆనందింప చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందాలని కూడా ఆయన ఆకాంక్షించారు.

-------------------------------------------------------------------

**సిపిఆర్ఒ టు సిఎం**